రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)

అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును

పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు

చల్లా శ్రీనివాసరావు చీఫ్-ఎడిటర్



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 81 | ఆదివారం 20 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 81 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 SUNDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00


## అన్నామలై ఇక ఆంధ్రామలై - మోదీ మార్క్ రాజకీయం..



అమరావతి: ఏపీ కేంద్రంగా బీజేపీ అసలైన రాజకీయం మొదలు పెట్టింది. కూటమిలో ఉంటూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన బీజేపీ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. ఏపీ నుంచి రాజ్యసభ స్థానాల విషయంలో బీజేపీ తొలి నుంచి గట్టిగానే వ్యవహ రిస్తోంది. ఇప్పటికే ఆర్ క్రిష్ణయ్య ను తమ పార్టీ నుంచి ఎంపిక చేసిన బీజేపీ.. ఇప్పుడు సాయిరెడ్డి స్థానం తమకే కావాలని తేల్చేసింది. ఈ సీటు నుంచి బీజేపీ అభ్యర్థిగా ఎవరికి అవకాశం దక్కుతుం దనే చర్చకు సమాధానం వచ్చింది. సాయిరెడ్డి స్థానంలో బీజేపీ ఫైర్ బ్రాండ్ పోటీ చేయనున్నారు.

**సాయిరెడ్డి స్థానంలో** : వైసీపీ ఎంపీ సాయిరెడ్డి రాజ్యసభకు రాజీనామా చేసారు. ఆయన స్థానం తిరిగి అసెంబ్లీలో పూర్తి మెజార్టీ ఉండటంతో కూటమికే దక్కనుంది. ఇప్పటికే ఈ ఎన్నికకు సంబంధించి ఎన్నికల సం ఘం షెడ్యూల్ విడుదల చేసింది. కూటమి నుంచి ఈ సీటు బీజేపీకి వెళ్లటం ఖాయమైంది. బీజేపీ ఈ సీటు తామే తీసుకుంటున్నట్లు సాయిరెడ్డి రాజీనామా సమయంలోనే స్పష్టం చేసింది. కాగా, బీజేపీ నుంచి పలువురి పేర్లు ఈ స్థానం కోసం రేసులోకి వచ్చాయి. ఒక దశలో తిరిగి సాయిరెడ్డికే బీజేపీ ఈ సీటు కేటాయించనుందనే ప్రచారం సాగింది. అయితే, సాయిరెడ్డికి ఇప్పటికి ఇప్పుడు సీటు కేటాయించేందుకు బీజేపీ నేతలు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో, ఏపీ నుంచి సాయి రెడ్డి స్థానంలో అనూహ్యంగా బీజేపీ తమ అభ్యర్ధిని ఖరారు చేసింది.

**ఏపీ నుంచి అన్నామలై** : వచ్చే ఏడాది తమిళనాడు లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి ఎన్నికలను బీజేపీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అక్కడ అన్నా డీఎంకేతో పొత్తు ఖాయం చేసుకుంది. ఈ పొత్తు వేళ పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యత నుంచి అన్నామలైను తప్పించారు. పొత్తు ప్రకటన వేళ పార్టీ ముఖ్యనేత అమిత్ షా తాము జాతీయ స్థాయిలో అన్నామలై సేవలు వినియోగించుకుంటామని ప్రకటించారు. కాగా, ముందుగా అన్నామలైను రాజ్యసభ కు ఎంపిక చేయాలని బీజేపీ నాయకత్వం డిసైడ్ అయినట్లు సమాచారం. అందులో భాగంగా తమిళనాడు పొరుగు రాష్ట్రంగా ఉన్న ఏపీ నుంచి సాయిరెడ్డి స్థానంలో అన్నామలైను రాజ్యసభకు పంపాలని పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**కేంద్ర మంత్రిగా..** :గతంలో ఏపీ నుంచి బీజేపీ రాజ్యసభ సభ్యులుగా వ్యవహరించి సురేశ్ ప్రభు సైతం కేంద్ర మంత్రి గా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో అన్నామలైకు మద్దతుగా లోకేష్ సైతం ఎన్నికల ప్రచారం చేసారు. బీజేపీ సూచన మేరకు ఇప్పటికే ఈ సీటు ను వారికే వదిలేయాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించారు. అన్నామలైకు ఇవ్వటం ద్వారా ఏపీ - తెలంగాణలోనూ రానున్న రోజుల్లో పార్టీకి మేలు చేస్తుందని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పవన్ సనాతన ధర్మం పేరుతో ఏపీలో కొత్త సమీకరణాలకు తెర తీసారు. ఇప్పుడు అన్నామలై సైతం ఏపీ నుంచే ఎంపీగా ఉంటే బీజేపీ భవిష్యత్ వ్యూహాలు పక్కాగా అమలు చేయవచ్చని చెబుతున్నారు. చివరి నిమిషం లో అనూహ్యంగా నిర్ణయం మారితే మినహా.. సాయిరెడ్డి స్థానం అన్నామలైకు దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.

## సుప్రీంకోర్టు ఉత్తర్వులు... తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎంపీ



న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ చట్టం-2025 బిల్లులపై రాష్ట్రపతికి గడువు విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే స్పందించారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేట్టయితే, ఇక పార్లమెంటు భవనాన్ని మూసేసుకోవాల్సి ఉంటుందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన తన 'ఎక్స్' ఖాతాలో ఈ విషయాన్ని రాసుకొచ్చారు. రాష్ట్రపతికి గడవు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం సరికాదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఇదివరకే అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ నేతల నుంచి అభ్యంత రాలు వ్యక్తమవుతున్నాయి.రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలపడానికి రాష్ట్రపతికి, గవర్నర్లకు మూడు నెలల గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. గవర్నర్ పంపిన బిల్లులను రాష్ట్రపతి ఎటూ తేల్చకపోతే అప్పుడు రాష్ట్రాలు నేరుగా తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ పరిణామాలపై బీజేపీ స్పందించింది.

## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు



అమరావతి: ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది.ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం.విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

## వైసీపీకి భారీ షాక్... విశాఖ మేయర్ పీఠం కూటమి కైవసం



విశాఖపట్నం: వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ను వైసీపీ కోల్పోయింది. జీవీఎంసీ వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారిపై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. విశాఖ మేయర్ పీఠం కూటమి వశమయింది. ఈ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ఇన్ఛార్జ్ కమిషనర్, కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభమయింది. ఇప్పటికే వైసీపీ కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా పార్టీని వీడటంతో కూటమి బలం పెరిగింది. జీవీఎంసీలో మొత్తం 97 మంది సభ్యులు ఉన్నారు. ఈనాటి సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిసి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. వీరంతా అవిశ్వానికి మద్దతుగా ఓటు వేశారు. పార్టీ మారిన కార్పొరేటర్లను కట్టడి చేసేందుకు వైసీపీ విప్ జారీ చేసినా వ్యూహం ఫలించలేదు.మరోవైపు కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ సభ్యులు బహిష్కరించారు. దీంతో, వైసీపీ మేయర్ హరివెంకట కుమారి పదవిని కోల్పోయారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో జీవీఎంసీ కార్యాలయం వద్ద కూటమి నేతలు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని వేడుక చేసుకున్నారు.

## కీలక నిర్ణయాలకు సిద్ధమైన జగన్

### 22, 23 తేదీల్లో ప్రకటనలు



అమరావతి: ఏపీలో గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుగా ఓటమిపాలైన తర్వాత భవిష్యత్ రాజకీయంపై జగన్ పూర్తిస్థాయిలో మేథోమథనం చేయలేదు. అదే సమయ ంలో కూటమి సర్కార్ పాత కేసులతో వైసీపీ నేతల్ని తరుముతుతోంది. అటు కేంద్రంలో ఎన్డీయే సర్కార్ కు అండగా నిలవాలా లేక పోరాటం చేయాలా అన్న దానిపై క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నేతలకు భవిష్యత్ రాజకీయంపై దిశానిర్దేశం చేసేందుకు జగన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం రెండు కీలక భేటీలు నిర్వహిం చబోతున్నారు.ఈ నెల 22, 23 తేదీల్లో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి సంబంధించిన కీలక నేతలతో జగన్ భేటీ కాబోతున్నారు. ఇందులో 22వ తేదీన వైసీపీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీతో జగన్ సమావేశం కాబోతున్నారు. ఇందులోతాజా రాజకీయ పరిణామాలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై జగన్ చర్చిం చనున్నారు. అలాగే పార్టీ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై నేతలకు దిశాని ర్దేశం కూడా చేయబోతు న్నారు.మరోవైపు ఈ నెల 23న జిల్లా సోషల్ మీడియా, వైసీపీ అధ్యక్షులతో వైఎస్ జగన్ సమావేశం అవుతారు. ఇందులో వైసీపీ సోషల్ మీడియా తిరిగి యాక్టివ్ కావడంపై దిశానిర్దేశం చేయబో తున్నారు. అసలే కూటమి సర్కార్ కేసులతో వైసీపీ సోషల్ మీడియా పూర్తిగా డల్ అయి పోయింది. దీంతో భవిష్యత్తులో ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లాలన్న దానిపై సోషల్ టీమ్స్ కు జగన్ దిశానిర్దేశం చేస్తారు. అలాగే జిల్లాల అధ్యక్షులు ఆయా జిల్లాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ తప్పిదా లు, ఎన్నికల హామీల ఉల్లంఘనపై జనంలోకి వెళ్లి ఎలా వివరించాలో జగన్ సూచనలు చేయబోతున్నారు.వైసీపీని, ఎంపీ పదవినీ, రాజకీయాల్ని వీడిపోయిన విజయసాయిరెడ్డి ఇప్పుడు తన చుట్టూ కోటరీ ఉందంటూ పలుమార్లు చేసిన విమర్శలపై జగన్ ఈ భేటీల్లో క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. అలాగే మద్యం కుంభ కోణం పేరుతో కూటమి సర్కార్ తమను టార్గెట్ చేస్తున్న తీరుపైనా నేతలకు వివరి స్తారు. దీంతో పాటు కేంద్రంలో ఎన్డీయే సర్కార్‌తో వ్యవహరిం చాల్సిన తీరుపైనా ఎం పీలకు కీలక సూచనలు చేస్తారని తెలుస్తోంది.

## విజయసాయిరెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి



అమరావతి: ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి నిన్న హాజరైన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడు తూ జగన్ కోటరీ గురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోటరీ వల్ల తాను చాలా ఇబ్బంది పడ్డానని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డికి వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ నుంచి వెళ్లిపోయిన తర్వాత పార్టీపై ఏదోరకంగా అభియోగాలు మోపాలని విజయసాయి చూస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు. ఆయన చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు చక్రం తిప్పింది విజయసాయేనని... పార్టీలో కోటరీ ఉందో, లేదో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. కోటరీ నడిపింది ఎవరో ఆయనకు తెలియదా? అని అడిగారు. వైసీపీలో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని విజయసాయి అన్నారని... పార్టీలో నెంబర్ 2 అనేదే లేదని నెంబర్ వన్ నుంచి 100 వరకు అన్నీ జగనేనని సుబ్బారెడ్డి చెప్పారు. వైసీపీ హయాంలో ఎలాంటి స్కాములు జరగలేదని... తమ పార్టీ నేతలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ అంటూ కొందరిని భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నింటిపైనా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఎడిటోరియల్

## భారత ప్రస్థానం: జాలువారిన జ్ఞాపకాలు

గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది %శ%గా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. ‘మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట భారతీయుని 75వ జన్మదినోత్సవ సందర్భమిది: ఆ ప్రముఖుడు ప్రజాసేవకుడు, దౌత్యవేత్త, రచయిత, విద్వజ్జుడు గోపాల్‌కృష్ణ గాంధీ’. మాతృదేశానికి ఆయన అందించిన సేవలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, సౌహార్దపూర్వకమైన నడవడి గురించి ప్రస్తుతిస్తూ చివరకు ఆయనకు నేను వ్యక్తిగతంగా ఎలా రుణపడి ఉన్నదీ పేర్కొన్నాను. ఆధునిక భారతదేశ చరిత్ర, మహాత్మాగాంధీ గురించి మరెవ్వరి కంటే కూడా ఎక్కువగా ఆయన నాకు బోధించారు’.ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. మరి మూడు రోజుల్లో గోపాల్ 80వ వసంతంలోకి వెళ్లనున్నారు. ఇప్పుడు ఆయన, తన సొంత జీవన ప్రస్థానంతో సమాంతరంగా సాగిన మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య పురోగతి, తిరోగతిపై ఒక జ్ఞానదాయక గ్రంథాన్ని కానుకగా అందించడం ద్వారా నన్ను (ఇంకా ఎంతో మంది భారతీయులను) మరెంతగానో రుణగ్రస్తుడిని చేసుకున్నారు. తన విస్తృత అధ్యయనం, భారత్ గురించిన ప్రగాఢమైన అవగాహనతో చారిత్రక ఘటనల వృత్తాంతాలతో మేళవించిన వ్యక్తిగత జ్ఞాపకాల విలక్షణ చరిత్ర అది. ఆయన వచనం అద్భుతమైనది. మన ఆలోచనాశీలతను సునిశితం చేసేది, రచయిత స్ఫూర్తిదాయక జీవిత గమనాన్ని, మన రిపబ్లిక్ సమున్నత, సంక్షోభ భరిత ప్రస్థానాన్ని, మునుపెన్నడూ చూడని చాలా అరుదైన ఛాయచిత్రాలతో సహా అక్షరీకరించిన గ్రంథమది. హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, తమిళ చలనచిత్రాల గురించిన ప్రేమపూర్వకమైన ప్రస్తావనలు ఎన్నో ఉన్నాయి. సాహిత్యం, వైదుష్యం, ప్రజాసేవతో పాటు సినిమాలు సైతం ఆయన జీవితాన్ని ప్రభావదాయకంగా తీర్చిదిద్దాయన్నది స్పష్టం.గోపాల్ తాజా గ్రంథం ‘%ఖఅసఎఐఅస్త్ర ాఐస్త్రప్త్ర్ :ాా ావతీంశీఝశ్రీ ఎఱర్‌శీతీఎ శీట ×అసవజూవఅసవత్ ×అఎఝ%’ స్వతంత్ర భారత తొలి సంవత్సరాలను, ప్రత్యేకించి మహాత్ముని చివరి నిరాహార దీక్షలు, ఆయన బలిదానం, నెహ్రూ%-%పటేల్ మధ్య విభేదాలు, దేశ హితానికై వారి సమన్వయ కృషి గురించి విశదమైన కథనాలతో ప్రారంభమవుతుంది. ఆ తరువాత కాలక్రమానుసారంగా ప్రతి సంవత్సరం గురించి క్లుప్త, ఉల్లాసకరమైన కథనాలతో కొనసాగి, స్వాతంత్ర్య ఆగమనం, దేశ విభజన తరుణంలో జన్మించిన గోపాల్‌కృష్ణ గాంధీ మన రిపబ్లిక్‌తో పాటు ఎదుగుతూ వచ్చారు. దేశభక్తి ప్రపూరితులైన తల్లిదండ్రులు దేవదాస్ (మహాత్ముని కుమారుడు), లక్ష్మి (రాజాజీ కుమార్తె) ఆయన మేధో పరిణామాన్ని ప్రభావితం చేశారు. తన తోబుట్టువులు తార, రాజ్‌మోహన్, రామచంద్ర గురించి కూడా గోపాల్ అవ్యాజ ప్రేమాదరాలతో రాశారు. ఇంకా వివాదాస్పద ప్రధానమంత్రులు, లోక విఖ్యాతులుకాని ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, ఎంతో మంది ఆసక్తిదాయక ప్రభావశీల వ్యక్తుల గురించిన విశేషాలు కూడా మనకు గోపాల్ గ్రంథం ద్వారా తెలుస్తాయి. గోపాల్ తన మాతామహుడు చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ) గురించి సహజంగానే ప్రముఖ ప్రాధాన్యంతో రాశారు. స్వతంత్ర భారతదేశంలో అత్యున్నత పదవిని అధిష్టించిన రాజాజీ, తన రాజకీయ జీవితోన్నతికి బాటలు వేసిన భారత జాతీయ కాంగ్రెస్‌ను విడనాడి ‘స్వతంత్ర పార్టీ’ అనే ప్రతిపక్షాన్ని వ్యవస్థాపించారు. ‘తన జీవితంపై ఏకైక అతి పెద్ద ప్రభావం’ తన మాతామహుడేనని గోపాల్ వివరించారు.గోపాల్ పదే పదే ప్రస్తావించిన రెండో వ్యక్తి సాటిలేని సంగీత విదుషీమణి ఎమ్ఎస్ సుబ్బులక్ష్మి. కుటుంబ స్నేహితురాలు అయిన సుబ్బులక్ష్మి సంగీతం, సమున్నత వ్యక్తిత్వం గోపాల్ జీవితంపై ఒక అజరామరమైన ప్రభావం. ఆయనను బాగా ప్రభావితం చేసిన మూడో వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్. ఆయన పరిపూర్ణ చిత్తశుద్ధి, ప్రశాంత వక్తృత్వం, ముఖ వర్ఛస్సు, అన్నిటినీ మించి ఆయన ఆంగ్ల భాషా గరిమ తనను బాగా ప్రభావితం చేశాయని గోపాల్ రాశారు. భారత్%-%చైనా సంఘర్షణ కాలంలో తన అభిమాని ఆహ్వానంపై జయప్రకాశ్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో ఒక ఉపన్యాసం వెలువరించారు. ‘స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయవాదం అంటే వలసపాలన నుంచి విముక్తికై పోరాడడం, కోల్పోయిన ఆత్మగౌరవాన్ని పునః సాధించుకోవడం, స్వావలంబన అహింసాత్మకంగా శాసనోల్లంఘన చేయడంగా వర్ధిల్లిందని చెప్పారు. స్వాతంత్ర్య సాధన అనంతరం అసహనం, యుద్ధోన్మాదం, ఇరుగు పొరుగు దేశాలను బెదిరించడం, శ్రుతి మించిన దేశభక్తిని జాతీయ వాదంగా అర్థం చేసుకుంటున్నారని జయప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు’.గోపాల్ మనో ప్రపంచం నుంచి జాలువారిన ఈ జ్ఞాపకమూ, 1960ల్లో ప్రభుత్వ వ్యవహారాల్లో ఆంగ్లభాష వాడకాన్ని పూర్తిగా త్యజించేందుకు జరిగిన ప్రయత్నాలపై కథనమూ రెండూ నేరుగా వర్తమానంతో సంభాషించేవే. గోపాల్ ఇలా రాశారు: ‘నేను బాధతప్త హృదయంతో నలిగిపోయాను. హిందీని అభిమానిస్తాను, అయితే దాని సామ్రాజ్యవాద డాంబికాన్ని ద్వేషిస్తాను. భాష విషయమై రాజాజీ భావాలతో ప్రభావితుడిని అయిన నేను అధికార భాషగా ఇంగ్లీష్‌కు స్వస్తిచెప్పాలన్న ప్రతిపాదనను ఎటువంటి మినహాయింపు లేకుండా తీవ్రంగా వ్యతిరేకించాను’.గోపాల్‌కృష్ణ గాంధీ ‘%ఖఅసఎఐఅస్త్ర ాఐస్త్రప్త్ర్ : ాా ావతీంశీఝశ్రీ ఎఱర్‌శీతీఎ శీట ×అసవజూవఅసవత్ ×అఎఝ%’ స్వతంత్ర భారతదేశ ప్రస్థానాన్ని వివరించింది. ఈ విశిష్ట కథనం, జాతి గమనాన్ని ప్రభావితం చేసిన ప్రధాన సంఘటనలు, వివాదాలను వ్యాఖ్యాన సహితంగా వర్ణించింది. ఈ నేపథ్యంలో, కర్ణాటక సంగీత కచేరిలో గాత్ర విద్వాంసుడికి వాద్య సహకారం అందించే వాయులీన వాద్యకారుడు సృజించే నాద లయలా, గోపాల్ స్వీయ జీవనయానం మనకు అవగతమవుతుంది. ఐఏఎస్ అధికారిగా గోపాల్ ఉద్యోగ జీవితం గ్రామీణ తంజావూరు ప్రాంతంలో ప్రారంభమయింది. ఆ తొలినాళ్లలో ఆయన ఒక సిరియన్ క్రైస్తవుడు, ఒక తమిళ జైనుడు, ఒక ముస్లిమ్‌తో కలిసి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆ ఉద్యోగ జీవితం ఉచ్ఛదశలో రాష్ట్రపతి కార్యదర్శిగా, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పనిచేశారు. ఆ తరువాత మూడు ఖండాలలో నాలుగు దేశాలలో ఐదు వేర్వేరు దౌత్య బాధ్యతల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఈ ఉన్నత విధుల నిర్వహణ గురించి గొప్ప ఖచ్చితత్వం, స్పష్టతతో గోపాల్ రాశారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక రాజకీయాలపై ఆయన ఆలోచనాత్మకమైన వృత్తాంతాలు ఎంతో విలువైనవి.తమిళులు, బెంగాలీలు, ఢిల్లీవాలాలు ఆయనకు బాగా సుపరిచితులే అయినప్పటికీ ఈ సువిశాల భారతదేశంలోని సకల సామాజిక, సాంస్కృతిక వైవిధ్యాల గురించి గోపాల్‌కు మంచి అవగాహన ఉన్నది. ఈశాన్య భారత సమస్యాత్మక సరిహద్దు ప్రాంతాలు, కశ్మీర్‌కు గోపాల్ తన కథనంలో సముచిత ప్రాధాన్యమిచ్చారు. ఆయన ‘%ఖఅసఎఐఅస్త్ర ాఐస్త్రప్త్ర్%’ పలు ఆసక్తికరమైన ఉదంతాలను వెల్లడించింది. హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైన తరువాత రాజాజీ, ఆయన కుమార్తె నామగిరి హైదరాబాద్‌ను సందర్శించారు. ఆ సందర్భంగా గవర్నర్ %-%జనరల్ కుమార్తెకు నిజాం నవాబు వజ్రాలు పొదిగిన ఒక నెక్లెస్‌ను బహుమానంగా ఇచ్చారు. అయితే రాజాజీ ఆ ఆభరణాన్ని తీసుకునేందుకు అంగీకరించలేదు. వితంతువు అయిన తన కుమార్తెకు అటువంటి విలువైన ఆభరణాన్ని ఇవ్వటం సుముచితం కాదని రాజాజీ అభిప్రాయపడ్డారు. ఆ తరువాత నామగిరి తన తండ్రి వైఖరిని ఆక్షేపించారు. వజ్రాల నెక్లెస్‌ను తిరిగి ఇచ్చివేస్తూ ‘మేము గాంధీ గారి శిష్యులం. అంత ఖరీదైన వస్తువులు మాకు అవసరం లేదు’ అని చెప్పి ఉండవలసింది.గాంధీ, రాజాజీల మనుమడుగా గోపాల్‌కు తమ కుటుంబ విశిష్ట నేపథ్యం గురించి, ఆ గొప్పదనం తన జీవితోన్నతికి ఎలా దోహదం చేసిందో, అప్పుడప్పుడూ ఎలా ఆటంకమయిందో గోపాల్‌కు బాగా తెలుసు. న్యూఢిల్లీలోని తమ స్వగృహానికి నిత్యం ఎంతో మంది అసాధారణ వ్యక్తులు వస్తూ పోతుండడాన్ని బాల్యం నుంచి సన్నిహితంగా పరిశీలించిన గోపాల్ ఇలా రాశారు: ‘హరిజన సేవ’ విషయమై మా కుటుంబానికి ఉజ్వలమయిన యశస్సు ఉన్నది. అయితే మా కుటుంబ సన్నిహిత, స్నేహితులలో దళిత వ్యక్తి ఎవరూ లేరు. అవును, ఒక దళితుడు కూడా లేదు. మాకు ముస్లిమ్ క్రిస్టియన్, సిక్కు స్నేహితులు ఉన్నారు. అమెరికాలో ఆఫ్రికన్ అమెరికన్లు ఎంతో మంది మాకు స్నేహితులే. యూదు మతస్థులూ ఎంతో మంది మాకు స్నేహితులే. అయితే ఒక్క భారతీయ దళితుడు కూడా లేడు’.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురించి గోపాల్ ఇలా రాశారు: ‘ఆయన పాత నౌక ఎస్.ఎస్ ఇండియాకు కొత్త కెప్టెన్ కాదుబీ కొత్త నౌక ఎస్.ఎస్ భారత్‌కు కొత్త సరంగు. పాత నౌకకు ప్రజాస్వామిక గణతంత్రవాదం, లౌకికవాదం అనే ఇంజిన్లు ఉండగా కొత్త నౌక మెజారిటేరియన్ జాతీయవాదం, హిందుత్వ అనే ఇంజిన్లతో నడుస్తున్నది’. డిసెంబర్ 1992లో బాబ్రీమసీదు కూల్చివేతకు సంబంధించిన కథనంలో గోపాల్ తన డైరీ నుంచి రెండు వ్యాఖ్యలను ఉటంకించారు: ‘30 జనవరి 1948 తరువాత భారతదేశ చరిత్రలో ఇది (6, డిసెంబర్ 1992న బాబ్రీ కూల్చివేత) ‘చీకటి క్షణం’ అని పేర్కొంటూ ఆయన ఒక ప్రశ్నను సంధించారు: ‘మనం ఒక నాగరికత పతనం అంచున ఉన్నామా?"అన్‌డైయింగ్ లైట్’ ముగింపు అధ్యాయంలో వర్తమాన భారతదేశం ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యల గురించి గోపాల్ ప్రస్తావించారు. అవి: విశృంఖలంగా పర్యావరణ విధ్వంసం, మత విద్వేషం, రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి క్షీణించడం, రాజకీయ ఎజెండాలకు గతాన్ని ఆయుధంగా ఉపయోగించుకోవడం మొదలైనవి. గోపాల్‌కృష్ణ గాంధీ తన యవ్వనంలో ఆవాహన చేసుకుని, ఉద్యోగ, మేధో జీవితంలో స్ఫూర్తిదాయకంగా నిబద్ధమైన భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య ఆదర్శాలకు అవి పెనుసవాళ్లుగా పరిణమించాయి.

# పర్యాటకుల సౌకర్యం కోసం రహదారులు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఏప్రియల్ 19 : రామాపురం బీచ్ రాబోయే రోజుల్లో గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఇంటర్మీడియ ట్ బోర్డు కమీషనర్ మరియు బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు. శనివారం వేటపాలెం మండలం రామపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామాపురం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, చీరాల శాసన సభ్యులు ఎం.ఎం కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ చీరాల ప్రాంతంలోని బీచ్ లు రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల కు ధీటుగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. పర్యాటకుల సౌకర్యం కోసం రహదారులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసు కుందన్నారు. పర్యాటకులు సముద్ర స్నానాలు వెళ్లినప్పుడు ప్రమాదాలు జరగ కుండా రిసార్ట్ యజమానులు వారికి అవసరమైన సూచనలు ఇవ్వాలని అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటిలోని చెత్తను మూడు రకాలుగా విభజించి వాటిని డిస్పోజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి చర్యలు తీసు కుందన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ఇంట్లో వాడే చెత్తను 3 రకాలుగా విభజించి తడిచెత్త, పొడిచెత్త ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాలను విభజించి గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు. బీచ్ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు సముద్రంలోకి వెళ్లే ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల పై రిసార్ట్ యాజమాన్యం చెప్పాలని ఆయన అన్నారు. బీచ్ ప్రాంతాలలో ప్రమాదాలు జరిగే చోట తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పర్యాటకు తెలిసే విధంగా నోటీస్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు.



పర్యాటకు లు సముద్రంలో లోతుకు వెళ్లకుండా ఫ్లాగ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం 98 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. రామాపురం బీచ్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని ఆయన సందర్భంగా చెప్పారు. రామాపురం బీచ్ లో పర్యాటకులకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రామాపురం బీచ్ ప్రాంతంలో విరివిగా మొక్కలు పెంచాలని రిసార్ట్ యాజమాన్యం సహకరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సముద్రం ఒడ్డున ఉన్నటువంటి చెట్లను తొలగిస్తే ఊరుకోమని ఆయన చెప్పారు. సముద్రం ఒడ్డున ఉన్నటువంటి సహజంగా ఉన్న చెట్లను ఎవరు కూడా తొలగించవద్దని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పర్యాటకులు దేవుళ్ళుగా భావించి సేవలు అందిస్తే రిసార్ట్ లు ఎంతో అభివృద్ధి చెందు తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. చీరాల నియోజ కవర్గంలో బీచ్ లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఇంట్లో వ్యర్థ పదార్థాలను ప్రతి ఒక్కరు కూడా మూడు రకాలుగా విభజించి వాటిని పంచాయతీ అధికారులకు అప్పగించాలని ఆయన ప్రజలకు చెప్పారు. ఈ సందర్భంగా రామాపురం బీచ్ ప్రాంతంలో అధికారులు ప్రజాప్రతినిధులు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అధికారులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ కార్మికులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జన్నెమ్మ, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్



సూపర్డెంట్ వెంకటేశ్వరరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి , చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుబ్రమైన భారతావనిని చూడాలంటే ప్రతి ఒక్క కుటుంబం పరిశుబ్రంగా ఉన్ననేలా కృషి చేయాలి... వేగేశన నరేంద్రవర్మ




రాయల్ జర్నలిజం (బాపట్ల) ఏప్రియల్ 19 : బాపట్ల పురపాలకసంఘం ఎంతో పురోగతి సాధించిందని స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శనివారం పట్టణంలోని వివేకానంద కాలనీలో “స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర “ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్ల విషయం లో కానీ పారిశుద్ధం విషయంలో కానీ, గత ప్రభుత్వం హయాంలో వదిలేసిన చెత్తను ప్లాస్టిక్, మట్టి, గాజు పెంకులను వేరుచేసి జిల్లాస్థానా లకు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పురపాలక సంఘం పురోగాభివృద్ధికి మున్సిపల్ కమీషనర్ ఎంతగానో కృషి చేస్తున్నారని నరేంద్ర వర్మ అన్నారు. రానున్న 2026వ సంవత్సరంలో మన రాష్ట్రంలో మూడు ఫేజ్ లుగా మెడికల్ కళాశాలలు, అధునాతనమైన వైద్యశాలలు రానున్నా యని రెండో ఫేజ్ లో బాపట్లకు వస్తునట్లుగా ప్రభుత్వం తెలిపిందని ఈ విషయం పై ఆరోగ్య శాఖ మంత్రితో తాను ఇప్పటికీ ఐదు ఆరు పర్యాయములు చర్చించడం కుడా జరిగిందని ఆయన తెలిపారు. రానున్న ఒక సంవత్సర కాలంలో వైద్య కళాశాలలు, అధునాతనమైన వైద్యశాలలు రావటంలో ఏ మాత్రం సందేహం లేదని ఆయన ఘంటాపరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,ఆర్.డి.ఓ గ్లోరియా, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,తాసిల్దార్ సలీమా మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం,జ నసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNLISAM

# "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఏప్రియల్ 19 : జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లు, పోలీస్ కార్యాలయాల్లో "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. స్టేషన్లు,కార్యాల యాల ను శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది అందరు కలిసి పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి తెలిపారు.






# గౌతు లచ్చన్న పనులను ఆదర్శంగా తీసుకొని మన జీవితాలు సాగించాలి : వేగేశన నరేంద్రవర్మ





రాయల్ జర్నలిజం (బాపట్ల) ఏప్రియల్ 19 : సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత భారత దేశం లో సర్దార్ అనే గౌరవం పొందిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 19 వ వర్ధంతి సందర్భంగా స్తానిక పట్టణంలోని చీల్ రోడ్ సెంటర్లో ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూర్ణమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న సాహసానికి కార్య దక్షతకు ప్రజలు మెచ్చి ప్రజలు ఇచ్చిన కితాభి సర్దార్ గౌతు లచ్చన్న అని ఆయన కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, వి.వి. జయంతి, ధర్మతేజ వంటి అనేట మంది జాతీయ నాయకులతో కలిసి భారతదేశం స్వాతంత్ర పోరాటంలో పాల్గొని అనేక పర్యాయాలు జైలుకు వెళ్లిన ఘనుడు గౌతు లచ్చన్న అని అన్నారు. ప్రకాశం పంతులు బెజవాడ గోపాల్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతోనే విభేదించి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రకాశం పంతులు ప్రభుత్వం పతనానికి కారణభూతుడయ్యాడై చిన్న రాష్టాలు కావాలన్నాడు. తెలుగువారి రాజకీయ జీవనంలో స్వతంత్రానికి ముందు మరి తర్వాత ప్రభావితం చేసిన నాయకుడు గౌతు లచ్చన్న కేవలం స్కూలు విద్యకే పరిమితమైనా ఆచార భోగినేని రంగా ప్రధమ అనుచరుడిగా తెలుగులో మంచి ఉపన్యాసకుడిగా రాజాజీ ఉపన్యాస అనువాదకుడిగా చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగు వర్గ పోరాట జీవి గౌతు లచ్చన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కులు, అధికారాలతోబాటు సంక్షేమానికి కట్టుబడి ఉన్నా..

## ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరంకు ఎన్ జి వో ల ఘన సత్కారం




కాకినాడ( రాయల్ జర్నలిజం) ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విశ్వసించి తాను ఎమ్మెల్సీ గా ఎన్నిక కావడానికి అద్భుతమైన విజయం అందించిన ఉద్యోగులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారి హక్కులు అధికారాలు కాపాడడంతో బాటు వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఉభయ గోదావరిజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్ జి వో హోమ్ లో ఎ.పి.ఎన్.జి.జి.ఓ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జిల్లా అధ్యకుడు గుద్దటి రామమోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమవేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో విలువలతో కూడిన రాజకీయాలు చేయడం తో బాటు సామాన్యుడు సైతం ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేసెందుకు ఆశక్తి కనబర్చే విధంగా స్ఫూర్తి తేవడానికి సహకారం అందించాలని కోరారు. ఉద్యోగుల సంఘానికి తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. అవసరమైతే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగుల పక్షాన మండలిలో తన గొంతు వినిపించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆయన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల గజమాలతో సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం చేపట్టిన సమావేశం లో పి. ఆర్. సి చైర్మన్ ను వేసి ఐ. ఆర్. ను వెంటనే చెల్లింపు, ఓ పి ఎస్ అమలు గురించి, హెల్త్ కార్డు, పెండింగ్లో ఉన్న డి. ఏ బకాయిలు,ఈ ఎల్ యొక్క ఎనాక్యాష్మెంట్ మొదలైన వాటి గురించి చర్చించారు.ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్స్ నెరవేరకపోతే రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమనికి సన్నద్ధమవుతున్నట్లు దానికి అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా శాఖ ఖాళీగా ఉన్న పోస్ట్ లను జిల్లా ఉపాధ్యక్షులు (మహిళా)-1, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి -1, జిల్లా సంయుక్త కార్యదర్శి -2 ఈ సమావేశంలో భర్తీ చేయుడం జరిగిందని తెలిపారు ఈ సమావేశానికి పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వి.రమణ, రాష్ట్ర సమాచార కార్యదర్శి జానకి, ముఖ్య అతిధిగా ఏ.పి.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యకులు పసుపులేటి శ్రీనివాసు పాల్గొన్నారు. నూతనంగా కో-ఆప్షన్ లో జిల్లా ఉపాధ్యక్షురాలు (మహిళ) గా మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ కు చెందిన ఎస్. విజయ్ భారతీ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా శ్రీ వై. రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శిగా టి. చార్లెస్ పాల్ (2) శ్రీ వి. శశి కుమార్ లను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎన్.జి.జి.ఓ సంఘం జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యకులు పాలపర్తి మూర్తి బాబు, సరేళ్ల చంద్రరావు, పాండురంగారావు, జిల్లా కోశాధికారి వై. పద్మ మీనాక్షి తో బాటు 21 యూనిట్స్ అధ్యక్షులు కార్యదర్శులు రాష్ట్ర మహిళా విభాగం జిల్లా కన్వీనర్ దేవి., పూర్వపు అధ్యక్షులు ఆచంట రామరాయుడు, బూరిగ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తాం



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఏప్రియల్ 19 : పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె సుభాషిణి తెలిపారు. స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



శనివారం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం పదిలమని చెప్పారు. కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజలలో బాధ్యతను పెంచడానికి స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఇందిరా, శివ, అంజమ్మ సుబ్బారావు దేవ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాలి

విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీనెలా మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కు సహకరించాలని, డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు మరియు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గల కార్యాలయ సిబ్బంది మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు వారు మరియు జిల్లా ప్రోగ్రాం అధికారులు అందరూ పరిసరాల పరిశుభ్రత చేసారు మరియు ముఖ్యంగా ఈరోజు ఇ-వేస్టేజ్, తమ తమ టేబుల్స్, కంప్యూటర్స్, రికార్డ్స్, విండో డోర్స్, పనికిరాని వస్తువులను అన్ని విభజించి వీటన్నింటిని గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ వారికీ పంపించే ఏర్పాటు చేయడం జరిగింది. కార్యాలయం లోపల, వెలుపల మొక్కలు ఏర్పాటు చేసి సంరక్షణ చేయవలెను అని సూచించారు.శ్రమదానం ద్వారా చెత్త దిబ్బలను శుభ్రపరిచి తిరిగి ఆ ప్రదేశంలో చెత్త వేయకుండా ఉండుటకు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. తడి చెత్తకు గ్రీన్ డస్ట్ బిన్, పొడి చెత్తకు రెడ్ డస్ట్ బిన్ హానికరమైన చెత్తకు బ్లూ డస్ట్ బిన్ ఉపయోగించవలెను. ఇల్లు, దుకాణములు, స్కూల్స్, సంస్థలు మొదలగు ప్రదేశాలలో ఏర్పడే చెత్తను 3 రకాలుగా వేరుచేసేలా అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ ప్రతీ 3 వ శనివారం తమ తమ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుట మరియు పనికిరాని మొక్కలను, చెత్తను శాస్త్రీయ పద్ధతిగా విసర్జించుట చేయుట జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు మరియు ప్రోగ్రాం అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొని తమ తమ సెక్షన్లను శుభ్రం చేసుకోనడమే కాకుండా పరిసరాలను పరిశుభ్రం చేసుకున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలుకు మార్గదర్శకాలు జారీ..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కార్పొరేషన్లలో తక్షణమే అమల్లోకి వచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 15 శాతం రిజర్వేషన్లను మూడు గ్రూపులుగా విభజించారు. ఉద్యోగాల భర్తీ, పదోన్నతులు, విద్యాసంస్థల ప్రవేశాల్లో 200 రోస్టర్ పాయింట్ల విధానాన్ని అమలు చేస్తారు. మహిళలకు 33 1/3% రిజర్వేషన్ వర్తిస్తుంది. ఈ ఉత్తర్వులతో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం మరో కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అసెంబ్లీ, కేబినెట్‌లో ఆమోదం తర్వాత గవర్నర్ లైన్ క్లియర్ చేయడంతోన్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది.. తాజాగా సాంఘిక సంక్షేమశాఖ ఎస్సీ వర్గీకరణ అమలుకు మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కార్పొరేషన్లలో ఇది వెంటనే అమల్లోకి వస్తుందని.. మొత్తం 15 శాతం రిజర్వేషన్లను మూడు గ్రూపులుగా విభజించారని తెలిపారు. గ్రూప్-1లో రెల్లి, ఉపకులాలకు 1% రిజర్వేషన్ ఉంటుంది.. గ్రూప్-2లో మాదిగ, ఉపకులాలకు 6.5% రిజర్వేషన్ ఉంటుంది.గ్రూప్-3లో మాల, ఉపకులాలకు 7.5% రిజర్వేషన్ ఉంటుంది అని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పదోన్నతులు, విద్యాసంస్థల ప్రవేశాల్లో 200 రోస్టర్ పాయింట్ల విధానాన్ని అమలు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 1/3% రిజర్వేషన్ ఉంటుంది. ఇది మూడు కేటగిరీల్లోనూ వర్తిస్తుంది. అర్హులైన అభ్యర్థులు లేకపోతే ఆ ఖాళీలను తదుపరి నోటిఫికేషన్‌కు బదిలీ చేస్తారు (ఏదైనా నోటిఫికేషన్‌కు సంబంధించి రోస్టర్ ప్రకారం ఓ గ్రూప్‌కు సంబంధించిన అర్హులైన వారు లేకపోతే అదే గ్రూపునకు తదుపరి నోటిఫికేషన్‌లో అవకాశమిస్తారు. రెండో నోటిఫికేషన్‌లో కూడా ఆయా గ్రూప్‌నకు అభ్యర్థులు లేకపోతే మూడో నోటిఫికేషన్‌లో అవకాశం కల్పిస్తారు). బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో కూడా 200 రోస్టర్ పాయింట్ల విధానాన్ని అమలు చేస్తారు. ఇందులో మహిళలకు 33 1/3% రిజర్వేషన్ కొనసాగుతుంది. ప్రతి శాఖ 200 పాయింట్ల రోస్టర్ రిజిస్టర్‌ను నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోని అన్ని విద్యాసంస్థల ప్రవేశాల్లోనూ ఈ వర్గీకరణ వర్తిస్తుంది. ఈ ఉత్తర్వులతో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ మరింత స్పష్టంగా, వేగంగా జరుగుతుందని భావిస్తున్నారు.'ఈ నిబంధనలకు సంబంధించి ఏదైనా అనుమానాలు ఉంటే ప్రభుత్వం చర్చించి తదుపరి ఆదేశాలు ఇస్తుంది. సాధారణ పరిపాలనశాఖ, పాఠశాల విద్య, ఉన్నత విద్య, ఇతర అన్ని సచివాలయ శాఖలు ఈ రూల్స్‌కు అనుగుణంగా సవరణలు చేసుకోవాలి' అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొత్తం మీద ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.

# ఏపీలో రైతులకు గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరికి రూ.85వేలు, ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి : రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను అందించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని కోసం దాదాపు రూ.450 కోట్లు ఖర్చు చేయనున్నారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డిస్కంలను ఆదేశించింది. ప్రతి రైతుకు 5 హార్స్‌పవర్ మోటారును ఉపయోగించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం కొత్త కనెక్షన్ల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఊరటనిస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు ఒక శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం ఎదురు చూస్తున్న రైతుల కోసం 50 వేల కనెక్షన్లు ఇవ్వనుంది. ప్రభుత్వం ఈ కనెక్షన్లను త్వరగా పూర్తి చేయాలని డిస్కంలను ఆదేశించింది. దీని కోసం ప్రభుత్వం దాదాపు రూ.450 కోట్లు ఖర్చు చేస్తుంది. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన దరఖాస్తులను దృష్టిలో ఉంచుకుని.. ప్రభుత్వం వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలని నిర్ణయించింది. కొత్త కనెక్షన్ల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఊరట దక్కనుంది. ఈ కొత్త కనెక్షన్ల కోసం అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర వస్తువులను డిస్కంలు సమకూర్చుకుంటున్నాయి. గత ప్రభుత్వంలో చాలా మంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే కొంతకాలంగా రైతుల కష్టాలను చూసిన కూటమి ప్రభుత్వం.. పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లను త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించింది. అయితే రాష్ట్రంలో ప్రతి రైతుకు 5 హార్స్‌పవర్ మోటారును ఉపయోగించే అవకాశం ఉంది. ఒక 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ముగ్గురు రైతులకు కనెక్షన్ ఇవ్వొచ్చు. ఒక్కో కనెక్షన్‌కు సగటున చూస్తే కనుక 5 స్తంభాలు అవసరమవుతాయి. వాటిలో మూడు స్తంభాలు, వాటికి కావాల్సిన వస్తువులను డిస్కం ఉచితంగా ఇస్తుంది. రైతులకు ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు.ఒకవేళ అంతకు మించి ఏవైనా అవసరమైతే కనుక ఆ ఖర్చును రైతు భరించాల్సి ఉంటుంది. అదనంగా కండక్టర్, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు, ఇతర వస్తువులు, లేబర్ ఖర్చులు కలిపి సుమారు రూ.2.5 లక్షల వరకు అవుతుందని అంచనా వేశారు. దీనిని బట్టి ఒక్కో రైతుకు కనెక్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం సగటున రూ.85 వేల వరకు ఖర్చు చేస్తుంది. అదే ఏజెన్సీ ప్రాంతం, ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెంలో ప్రతి రైతుకు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాల్సి పరిస్థితి ఉంది. అలాంటి చోట ఒక్కో కనెక్షన్‌కు రూ.2.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం త్వరలోనే ఉచిత విద్యుత్ కనెక్షన్ల ప్రక్రియను ప్రారంభించాలని నిర్ణయించింది.

# ఏపీలో కొత్తగా ఐటీ హబ్ ఏర్పాటు.. 1,080 ఎకరాల్లో అక్కడే ఫిక్స్, ఆ జిల్లాకు మహర్దశ



విశాఖపట్నం: విశాఖపట్నంలో ఐటీ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భీమిలి నియోజకవర్గంలోని తర్లువాడలో 1,080 ఎకరాల భూమిని పరిశీలిస్తున్నారు. గత ప్రభుత్వం ప్రైవేటు పనులకు ప్రయత్నించగా, కూటమి ప్రభుత్వం వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తర్లువాడ ప్రాంతంలో ఐటీ కంపెనీలను అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఏపీలో ఐటీ హబ్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. విశాఖపట్నంలో ఐటీ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. భీమిలి నియోజకవర్గంలోని తర్లువాడలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని చూస్తోంది. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ భూములను ప్రైవేటు పనులకు ఉపయోగించాలని చూడగా.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తర్లువాడలో 1,080 ఎకరాల భూమిని ఐటీ హబ్ కోసం పరిశీలిస్తున్నారు.విశాఖపట్నంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఏపీ ప్రభుత్వం రుషికొండ ఐటీ హిల్స్‌తో పాటు, ఇతర ప్రాంతాలను కూడా పరిశీలిస్తున్నారు. భీమిలి దగ్గరలోని ఆనందపురం మండలంలో తర్లువాడ భూములు ఐటీ హబ్‌కు అనుకూలంగా ఉన్నాయని భావిస్తున్నారు. తర్లువాడ కొండ దగ్గర సర్వే నంబరు-1లో 1,080 ఎకరాల భూమి ఉంది. ఈ ప్రాంతం జాతీయ రహదారికి దగ్గరగా, కొండలతో చాలా అందంగా ఉంటుంది.ఇందులో గతంలోనే ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థకు 9 ఎకరాలు, మోడల్ హైస్కూల్‌కు 7 ఎకరాలు ఇచ్చారు. ఇప్పుడు ఇందులో 200 ఎకరాలను ఐటీ హబ్‌కు కేటాయించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విశాఖ కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి రిపోర్టులు సిద్ధం చేస్తున్నారు. ఈ భూమిలో వంద ఎకరాలకు డి-పట్టాలు ఇచ్చినట్లు గుర్తించారు. అక్కడ రైతులు మామిడి, జీడిమామిడి సాగు చేస్తున్నారు. సర్వే చేసిన భూమిలో ఆక్రమణదారులు, డి-పట్టాదారుల వివరాలను మళ్లీ పరిశీలిస్తున్నారు. భూసేకరణ పూర్తయిన తర్వాత ఏపీఐఐసీకి అప్పగించి, ఐటీ హబ్‌కు కేటాయిస్తారు.అలాగే ప్రస్తుతం ఐటీ హబ్‌కు ప్రైవేటు భూములు కూడా ఇచ్చేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. దాదాపు 10-15 వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా ఐటీ కంపెనీలను తర్లువాడ ప్రాంతంలో అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అంటున్నారు. మొత్తం మీద విశాఖపట్నంలో ఐటీ హబ్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు.మరోవైపు విశాఖపట్నం మీదుగా వెళ్లే ఓ రైలును అధికారులు రద్దు చేశారు. ఈనెల 30, మే 1, 3, 4, 6 తేదీల్లో రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# అధికారుల కీలక నిర్ణయం.. వీరికి ఉపాధి హామీ పని లేనట్లే..!

హైదరాబాద్: తెలంగాణలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 60 ఏళ్లు పైబడిన కూలీల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పనిలో ఉత్పాదకత, వృద్ధుల ఆరోగ్యం దృష్ట్యా ఈ సర్వే జరుగుతోంది. అయితే.. ఈ సర్వే కారణంగా వృద్ధ కూలీలు తమ ఉపాధిని కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. అధికారులు నిబంధనల ప్రకారం జాబితా తయారు చేస్తామని చెబుతున్నప్పటికీ.. వృద్ధుల జీవన ఉపాధిపైన స్పష్టమైన హామీ ఇవ్వలేదు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి.మహాత్మాగాంధీ ఉపాధి హామీ పని ద్వారా ఎంతో మంది పేదలు ఉపాధి పొందుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రోజు వారీ కూలీ రూ.300 నుంచి రూ.307 వరకు పెంచిన విషయం తెలిసిందే. అయితే ఉపాధి హామీ పథకంలో పని చేసే కార్మికుల వయస్సు వివరాలను సేకరించే ప్రక్రియ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు జిల్లాల అధికారులు ఈ పనిలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం ఈ పథకం కింద పనిచేస్తున్న కూలీలలో కొంతమంది 60 సంవత్సరాలు పైబడిన వారు ఉండటంతో ఈ సర్వే చేపట్టారు. అధికారులు క్షేత్రస్థాయిలో కూలీల ఆధార్ కార్డులను సేకరిస్తూ, వారి వయస్సు వివరాలను నమోదు చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,684 గ్రామ పంచాయతీల పరిధిలో క్షేత్ర సహాయకులు ఈ వివరాలను సేకరించి ఒక జాబితాను రూపొందిస్తున్నారు.అధికారులు ఈ సర్వే చేపట్టడానికి గల కారణాలను విశ్లేషిస్తే.. కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుస్తున్నాయి. ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం కూలీలకు పని దినాలు కల్పించడం ద్వారా వారికి ఆదాయం అందించడం. అయితే.. కొంతమంది వృద్ధుల కారణంగా పనిలో ఉత్పాదకత తగ్గిపోతోందని అధికారులు భావిస్తున్నారు. 60 ఏళ్లు పైబడిన వారు శారీరకంగా అంత చురుకుగా పనిచేయలేకపోవడం వల్ల... నిర్దేశించిన పనిలో తగిన కొలతలు రావడం లేదని అధికారులు గుర్తించారు. పని తక్కువగా జరిగితే, ప్రభుత్వం నిర్ణయించిన రోజువారీ వేతనం రూ. 307 కూలీలకు అందడం కష్టమవుతుంది. అదే సమయంలో, 60 ఏళ్ల లోపు ఉన్నవారు పనిచేస్తే పని కొలతలు సక్రమంగా వస్తున్నాయని అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు.దీనికి తోడు, ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండలు తీవ్రంగా ఉన్నాయి. వృద్ధులు ఈ తీవ్రమైన ఎండలో ఎక్కువసేపు పనిచేస్తే వారి ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, వృద్ధుల ఆరోగ్యం, పని సామర్థ్యం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ సర్వేను ప్రారంభించింది.అయితే.. ఈ సర్వే కారణంగా ఉపాధి హామీ పథకంపై ఆధారపడి జీవిస్తున్న వేతన జీవులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పింఛన్ పొందుతున్నప్పటికీ.. అదనపు ఆదాయం కోసం ఉపాధి పనులకు వెళ్తున్న వృద్ధులు భయాందోళనలకు గురవుతున్నారు. తమ వయస్సు కారణంగా పని జాబితా నుండి తొలగిస్తారేమోనని వారు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. అధికారుల అంచనా ప్రకారం.. ప్రస్తుతం ఉపాధి కూలీలలో సుమారు 20 శాతానికి పైగా 60 ఏళ్లు దాటిన వారే ఉన్నారు. వీరిని తొలగిస్తే వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై అదనపు కలెక్టరు నర్సింగ్‌రావు స్పందిస్తూ.. 60 ఏళ్లు దాటిన వారిని గుర్తిస్తున్న మాట వాస్తవమేనని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాబితాను తయారు చేస్తామని ఆయన వివరించారు. అయితే.. ఈ నిబంధనలు వృద్ధుల జీవనోపాధిని ఎలా పరిరక్షిస్తాయనే దానిపై ఆయన స్పష్టమైన హామీ ఇవ్వలేదు. దీంతో వృద్ధ కూలీల ఆందోళన కొనసాగుతోంది. ప్రభుత్వం ఈ విషయంలో మానవతా దృక్పథంతో ఆలోచించి.. వృద్ధ కూలీలకు ఉపాధి అవకాశాలు కోల్పోకుండా ఒక పరిష్కారాన్ని కనుగొనాలని వారు కోరుకుంటున్నారు.

# త్వరలో కేంద్రంలో కీలక పరిణామాల దిశగా సంకేతాలు..

న్యూఢిల్లీ : ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వీటికి తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా గత బుధవారం(ఏప్రిల్ 16) కేబినెట్ జరగకపోగా



వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.గత మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# గాలి మర నుంచి జారి 300 అడుగుల ఎత్తులో తలకిందులుగా ఉద్యోగి.. చివరకు..



అమరావతి: విండ్ పవర్ ద్వారా కరెంటు ఉత్పత్తి చేసే గాలి మరల దగ్గర ఉద్యోగం ఎంత ప్రమాదకరమో చూపించే సంఘటన అది అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం నింబగల్ వద్ద గాలి మరలు మెయింటెనెన్స్ చేసే ఉద్యోగికి పెను ప్రమాదం తప్పింది. కొన్ని వందల అడుగుల ఎత్తులో గాలి మరల దగ్గర మరమ్మత్తు చేస్తుండగా సుందరేశన్ అనే ఉద్యోగి ప్రమాదవశాత్తు కాలుజారి అంత ఎత్తు నుంచి కిందకు పడిపోయాడు. అయితే ఐరన్ సేఫ్టీ రోప్ ఉద్యోగి సుందరేశన్ కాలికి చుట్టుకోవడంతో॰. 300 అడుగుల ఎత్తులో తలకిందులుగా గంటకు పైగా వేలాడాడు. ఐరన్ రోప్ కాలికి చుట్టుకోకపోయి ఉంటే సుందరేశన్ అమాంతం గాలిమర పైనుంచి కింద పడి చనిపోయేవారు. కానీ అదృష్టం బాగుండి.. నేల మీద నూకలు ఉండి॰. 300 అడుగుల ఎత్తులో ఐరన్ రోప్ కాలుకి చిక్కుకుని తలకిందులుగా వేలాడుతూ ఉండిపోయాడు.సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది, పోలీసులు, స్థానికులతో పాటు.. గాలి మరలో పనిచేసే తోటి ఉద్యోగులు సహాయక చర్యలు చేపట్టారు. సుందరేసన్ తో పాటు పనిచేసే మరో ఉద్యోగి అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ ప్రాణాలకు తెగించి మరొక ఐరన్ రోప్ సహాయంతో పైనుంచి కిందకు దిగి॰. 300 అడుగుల ఎత్తున వేలాడుతున్న సుందరేసన్ వద్దకు చేరుకున్నాడు. మెల్లగా ఐరన్ రోప్‌ను వదులుతూ కిందకు దించారు. ఎట్టకేలకు అందరూ శ్రమించి సుందరేసన్‌ను సురక్షితంగా కిందుకు తీసుకొచ్చారు. ఐరన్ రోప్ కాలికి గట్టిగా చుట్టుకోవడంతో గాయాలతో అయినా సుందరేసన్ ప్రాణాలతో బయటపడ్డాడు.300 అడుగుల ఎత్తులో వేలాడుతూ, ఊగుతున్న సుందరేసన్ ఏ క్షణంలోనైనా జారీ కింద పడతాడేమోనన్న అనుమానంతో ఫైర్ సిబ్బంది, పోలీసులు, స్థానికులు గాలి మరి కింద పెద్ద వల ఏర్పాటు చేసి పట్టుకున్నారు. ఒకవేళ అంత ఎత్తు నుంచి జారిపడ్డా నేల మీద పడకుండా వలలో పడితే ప్రాణాలు కాపాడొచ్చని ప్రయత్నాలు కూడా చేశారు. అయితే కాలికి చుట్టుకున్న ఐరన్ రోప్ గట్టిగా ఉండడంతో దాదాపు గంటకు పైగా సుందరేసన్ అలా గాలిలో వేలాడుతూనే ఉన్నాడు. చివరకు అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ సమాంతరంగా మరో ఐరన్ రోప్ వేసుకొని సుందరేసన్ వద్దకు చేరుకొని సురక్షితంగా కిందికి తీసుకురావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ కొండముచ్చు.. సపర్యలు చేసిన ప్రతి ఒక్కరికి వేల వేల వందనాలు



హైదరాబాద్: ఇలాంటివి చూసినప్పుడే మనుషుల్లో కాస్తయినా మానవత్వం బతికే ఉందని అనిపిస్తుంది. ఎంతసేపు మన గురించి తప్ప పక్కవాడి బాధ పట్టని మనకు.. మూగజీవుల పట్ల దయ, కనికరం చూపించడం చాలా గొప్ప విషయమే. ఆపదలో ఉన్నవాళ్లకు చేతనైన సాయం చేసేవాళ్లు నిజంగా మనుషుల్లో దేవుడు అనే చెప్పాలి. అలాంటిదే ఈ సంఘటన కూడా.. కానీ, ఇక్కడ ఆపదలో ఉన్నది మనిషి కాదు.. ఓ కొండముచ్చు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ కొండముచ్చు రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కొండముచ్చుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు ఆ కొండముచ్చు గాయాలకు చికిత్స చేశారు. మంచినీళ్ళు తాగించారు. తన పరిస్థితికి సాయం చేస్తున్న జనాల పట్ల ఆ కొండముచ్చు దీనంగా చూడడం అక్కడివారిని కదిలించింది. కొండముచ్చుకు అయిన గాయాలకు ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం స్థానికులు ఆ మూగజీవిని ఆసుపత్రికి తరలించారు.మనిషికి మనిషికి మధ్య అనుబంధాలు కరువవుతున్న నేటి రోజుల్లో ఇలా ఓ మూగజీవికి సాయం అందించడం చాలా గొప్ప విషయం. సమయానికి కొండముచ్చుకి సపర్యలు చేసి చికిత్స కోసం ఆస్పత్రికి తరలించిన స్థానికులు, వాహనదారులను పలువురు మెచ్చుకుంటున్నారు.

# క్రైమ్‌కు కళ్లెం.. విజయనగరం టూ టౌన్ పోలీసుల యాక్షన్ ప్లాన్ అదుర్స్




అమరావతి: ఇటీవల కాలంలో క్రైమ్ పోకడ పెరిగింది. మహిళలపై దాడులు, చైన్ స్నాచింగ్, ఇళ్లలో దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. పలుచోట్ల మహిళలపై నిఘా పెట్టి మరీ దాడులకు పాల్పడుతున్నారు దుండగులు. వృద్ధులు, మహిళలే లక్ష్యంగా నేరాలకు పాల్పడుతున్నారు. గంజాయి సేవిస్తున్న వారి సంఖ్య మరింతగా పెరిగింది. జనసంచారం తక్కువగా ఉన్న ప్రదేశాల్లో చైన్ స్నాచింగ్, గంజాయి సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు నేరగాళ్ళు. ఇలాంటి ఘటనలు సాధ్యమైన వరకు కట్టడి చేయాలని యోచించారు విజయనగరం టూ టౌన్ పోలీసులు. టెక్నాలజీ తో క్రైమ్ కంట్రోల్ చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ముందుగా టూ టౌన్ పరిధిలో ఉన్న వీధులు, అపార్ట్మెంట్లు, ముఖ్యమైన జంక్షన్లలలో పబ్లిక్‌తో సమావేశం అయ్యారు. వారిని మోటివేట్ చేసి ఆ ప్రాంతమంతా పబ్లిక్ సహకారంతో సిసి కెమెరాలు పెట్టుకునేలా ప్రోత్సహించారు. సీసీ కెమెరాలు కూడా హైటెక్నాలజీతో పాటు ఆడియో, వీడియో క్లారిటీగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు.టూ టౌన్ పరిధిలో ప్రతిచోట సీసీ కెమెరాలు పెట్టి అక్కడి నుండి నేరుగా పోలీసు కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షించేలా కంట్రోల్ రూమ్‌కు సీసీ కెమెరాలు అనుసంధానం చేశారు. అలా దాదాపు టూ టౌన్ లిమిట్స్ అంతా కూడా సీసీ కెమెరాలతో కవర్ చేశారు. అలా సీసీ కెమెరాల ద్వారా టూ టౌన్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తున్నారు. ఇద్దరు కానిస్టేబుల్స్ నిరంతరం కమాండ్ కంట్రోల్ రూం లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఎక్కడైనా అనుమానస్పదంగా వాహనాలు కనిపించినా, అనుమానిత వ్యక్తులు కనిపించినా వెంటనే అప్రదేశానికి కానిస్టేబుల్స్ పంపించి విచారిస్తున్నారు. అంతేకాకుండా టూ టౌన్ పరిధి అంతా సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉందని సస్పెక్ట్ సీట్స్ ఉన్నవారికి, పాత నేరస్తులకు, రౌడీషీటర్స్‌కు తెలియజేస్తున్నారు. ఎవరైనా నేరం చేస్తే వెంటనే దొరికిపోతారు, నిరంతరం పోలీస్ వారు పర్యవేక్షిస్తున్నారు అనే సందేశాన్ని ఇస్తున్నారు. దీంతో ఇప్పుడు నేరగాళ్లు నేరాలు చేయడానికి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఈ సీసీ కెమెరాలు పెట్టిన తరువాత టూ టౌన్ పరిధిలో నేరాలు గణనీయంగా తగ్గాయని చెప్తున్నారు పోలీసులు.అంతేకాకుండా మరోవైపు డ్రోన్లను కూడా నిరంతరం వినియోగిస్తున్నారు. వీటి సహాయంతో ఏ మారుమూల ప్రాంతమైనా, ఎలాంటి నేరాలు జరిగినా చిటికెలో పట్టేస్తున్నారు. డ్రోన్ల సహాయంతో నేరస్తులను పట్టుకోవడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఇలా టెక్నాలజీని వినియోగిస్తూ నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారు పోలీసులు.

# కెనడాలో కాల్పుల మోత.. భారతీయ విద్యార్థిని మృతి!



హైదరాబాద్: విదేశాల్లో రోజురోజుకు గన్ కల్చర్ పెరిగిపోతుంది. ఈ గన్ కల్చర్‌తో స్థానిక అమాయక ప్రజలతో పాటు, అక్కడికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులు, పర్యాటకానికి వచ్చిన పర్యాటకులు సైతం బలవుతున్నారు. తాజాగా కెనడాలో రెండు గ్రూపుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 21 ఏళ్ల భారతీయ విద్యార్థిని మరణించింది. భారత్ కు చెందిన విద్యార్థిని హర్సిమ్రత్ రాంధావా బస్టాప్ లో బస్సుకోసం ఎదురుచూస్తుండగా.. ఇంతలో అక్కడి వచ్చిన ఇద్దరు కారు డ్రైవర్లు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు. ఈ క్రమంలో వారి గన్‌లోంచి వచ్చిన ఓ బుల్లెట్ బస్టాప్‌లో ఉన్న హర్సిమ్రత్‌కు తగలడంతో ఆమె మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం ఒంటారియోలోని హామిల్టన్‌లోని మోహాక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని హర్సిమ్రత్ రాంధావా ఉద్యోగానికని వెళుతుండగా ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తోంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేటప్పటికీ హర్సిమ్రత్ బుల్లెట్ గాయంతో పడిపోయి ఉందని..ఆమెను స్థానికి హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే తను చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించినట్టు పోలీసులు తెలిపారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు. నల్లటి కారులో కూర్చున్న వ్యక్తి హర్‌సిమ్రత్‌ను కాల్చి చంపి అక్కడి నుంచి పారిపోయాడని తెలిపారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.విద్యార్థిని హర్సిమ్రత్ రాంధావా మృతి పట్ల భారత కాన్సులేట్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తూ, ఆమె డెడ్‌బాడీన్ని ఇంటికి చేరుస్తామని హామీ ఇచ్చింది.

గత నాలుగు నెలల్లో కెనడాలో మరణించిన భారతీయుల..

అయితే గత నాలుగు నెలల్లో నలుగురు భారతీయులు హత్యకు గురైనట్టు తెలుస్తోంది. గత నాలుగు నెలల్లో కెనడాలో జరిగిన వేర్వేరు సంఘటనలలో ముగ్గురు భారతీయులు మరణించిగా..తాజాగా జరిగిన కాల్పుల్లో మరో భారతీయ విద్యార్థిని మృతి చెందింది. పంజాబ్‌లోని లూథియానాకు చెందిన 22 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి గురాసిస్ సింగ్‌ను తాను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే హత్యకు గురయ్యాడు. ఆ తర్వాత అదే రాష్ట్రం పంజాబ్‌కు చెందిన 22 ఏళ్ల భారతీయ విద్యార్థిని రితికా రాజ్‌పుత్, స్నేహితులతో కలిసి అర్ధరాత్రి భోగి మంటలు పెండుతుండగా చెట్టు కూలి మరణించింది. ఈ ఘటనపై ఇంకా దర్యాప్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. డిసెంబర్ 6న ఎడ్మంటన్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న 20 ఏళ్ల భారత సంతతికి చెందిన హర్షదీప్ సింగ్ అనే వ్యక్తి ఓ ముఠా కాల్చి చంపింది.

# ఈ తప్పులు చేస్తున్నారా..? ఇక మీ లివర్ షెడ్డుకేనట.. ఇలా చేస్తే ఆ వ్యాధికి చెక్ పెట్టినట్టే..



అమరావతి: నేటి బిజీ జీవితంలో మనం తరచుగా మన ఆహారపు అలవాట్లపై శ్రద్ధ చూపము.. కానీ.. అవే పలు సమస్యల బారిన పడేలా చేస్తాయి.. అయితే.. నేడు మన ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకుంటే, కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని 50% తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. శరీరంలో కాలేయం ముఖ్యమైన అవయవం.. ఇది ఎన్నో విధులను నిర్వహిస్తుంది.. కాలేయ (లివర్) ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఏప్రిల్ 19న ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం 2025 ప్రపంచ కాలేయ దినోత్సవం ఉద్దేశం.. "ఆహారమే ఔషధం".. ఇది మనం తినే ఆహారం కడుపు నింపుకోవడానికి మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి నిజమైన రక్షకుడని ఆలోచించేలా చేస్తుంది.

కాలేయ వ్యాధులు - మన జీవితం..

కాలేయం మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవం.. ఇది 500 కంటే ఎక్కువ విధులను నిర్వహిస్తుంది. ఇది మన శరీరాన్ని డీటాక్సిఫై చేయడమే కాకుండా, జీర్ణక్రియ, జీవక్రియ, రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కానీ సరైన ఆహారం లేకపోవడం, ప్రాసెస్ చేసిన ఆహారం, మద్యం, పేలవమైన జీవనశైలి దాని ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి.మన ఆహారంలో మార్పులు చేసుకుంటే, కాలేయ వ్యాధి ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. మీ ఆహారంలో తాజా పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లను చేర్చుకోవడం ద్వారా, కాలేయాన్ని మళ్లీ ఆరోగ్యంగా మార్చుకోవచ్చు. కాలేయం తనను తాను నయం చేసుకునే అద్భుతమైన శక్తిని కలిగి ఉందని, దానికి కావలసిందల్లా సరైన ఆహారం, జీవనశైలి అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే కాలేయ వ్యాధులు..

నేడు, కాలేయ వ్యాధులు మద్యం సేవించేవారికి మాత్రమే పరిమితం కాలేదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇప్పుడు ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం, అధిక చక్కెర ఆహారం కూడా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్‌కు కారణమవుతున్నాయి. ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్ జర్నల్‌లో ఇటీవల ప్రచురితమైన ఒక అధ్యయనంలో, శోథ నిరోధక ఆహారం తినే వ్యక్తులు అంటే, వాపును పెంచే ఆహారాలు.. దీర్ఘకాలిక కాలేయ వ్యాధి అభివృద్ధి చెందే ప్రమాదం 16% ఎక్కువగా ఉందని కనుగొన్నారు.

పిల్లలలో కూడా పెరుగుతున్న ప్రమాదం..

నేటి పిల్లలలో కూడా కాలేయ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలు, తీపి పానీయాలలో లభించే ఫ్రక్టోజ్ ఊబకాయం ఉన్న పిల్లలలో కొవ్వు కాలేయ వ్యాధి కు దారితీస్తుందని న్యూట్రియంట్స్ జర్నల్‌లో జరిగిన ఒక పరిశోధన సూచిస్తుంది. దీని వలన తల్లిదండ్రులు పిల్లలకు తాజా, ఇంట్లో వండిన ఆహారాన్ని ఇవ్వడం, స్వీట్లు మరియు ప్యాక్ చేసిన స్నాక్స్‌కు దూరంగా ఉంచడం చాలా ముఖ్యం.

అవగాహన - పోషకాహారం..

ప్రతి ముగ్గురిలో ఒకరికి ఇప్పుడు ఫ్యాటీ లివర్ వచ్చే ప్రమాదం ఉందని లివర్ నిపుణులు చెబుతున్నారు. అయితే శుభవార్త ఏమిటంటే ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా నివారించవచ్చు. పోషకమైన, ఇంట్లో వండిన భోజనం తినడం, హైడ్రేటెడ్ గా ఉండటం, మితంగా తినడం, వ్యాయామం చేయడం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటివి నిపుణులు సూచిస్తున్నారు.

# Chandrababu Naidu's Impact on Sports: Sania Mirza's Tribute



During a notable assembly at the 2025 Republic Plenary Summit, both Chandrababu Naidu and tennis icon Sania Mirza were highlighted figures. Naidu, recognized for his visionary leadership, has been instrumental in advancing various sectors, including sports, in Southern India. Mirza, a celebrated athlete, acknowledged the pivotal role Naidu played during her formative years, attributing her successful career to the support and opportunities facilitated by his administration. The presence of these two personalities underscored the symbiotic relationship between political leadership and sports development.Sania Mirza reminisced about the early days of her tennis journey, emphasizing the significant support from Chandrababu Naidu, who was the Chief Minister of Andhra Pradesh at the time. Mirza pointed out the stark contrast between the opportunities available then and now, highlighting Naidu's exceptional efforts in promoting sports. "Chandra Babu Naidu garu was the chief minister while I was growing up back then. I had wonderful interactions with him. We were one of the few states when I was younger, compared to other states, that actually incredible sporting ventures like National Games. We are talking about 25 years ago," Mirza shared, shedding light on the then unique position of Andhra Pradesh in nurturing sports talent.The dialogue at the summit brought to the forefront the evolution of sports sponsorship in India, with corporate companies now actively supporting athletes. This shift was contrasted with the scenario decades ago when such backing was scarce. The discussion revolved around Naidu's foresight and initiative in promoting sports, which not only enhanced the infrastructure for various athletic disciplines but also laid a foundation for future champions like Sania Mirza. The conversation concluded with an acknowledgment of Naidu's role as a catalyst in the development of sports infrastructure and talent in Southern India, highlighting his contribution beyond the conventional domains of politics and industry.

# Layoffs Reach Highest Levels Since 2020

Job cuts in the U.S. surged in February reaching their highest level since July 2020. Recent reports revealed that around 172,000 layoffs were announced last month, marking the worst February for job losses since 2009. The majority of these layoffs were in government positions mainly due to actions taken by the Department of Government Efficiency (DOGE) led by Elon Musk.More than 62,000 government jobs were eliminated in February, accounting for over a third of the total layoffs. In the first two months of 2025 nearly 221,000 jobs were cut across various sectors. This marks the worst start to a year for layoffs since the Great Recession in 2009. Andrew Challenger, the senior vice president of the firm pointed to DOGE’s cost-cutting measures canceled government contracts, economic uncertainties and private bankruptcies as key reasons for the sharp rise in job losses.Layoffs in the federal sector skyrocketed by 41,311% compared to the same period in 2024. This is largely due to policies introduced by President Donald Trump and Musk, who have pushed for reducing government spending. Agencies such as the Department of Defense and the U.S. Forest Service have been significantly affected by these cuts.

# Navigating SSN Challenges for L1 Visa Holders!




For L1 visa holders arriving in the U.S. to start work, acquiring a Social Security Number (SSN) promptly is a critical step. This process, while seemingly straightforward, can often become complex and unpredictable. It is not uncommon for first-time applicants to face bureaucratic hurdles, with some Social Security Administration (SSA) offices requiring additional proof of work authorization or delaying processing. This unpredictability underscores the importance of being prepared and seeking information from the SSA office where one plans to apply.The flexibility of the SSN application process allows newcomers to choose any SSA office nationwide, regardless of their job's location. This means that whether one is destined to work in Michigan or Hawaii, they have the liberty to apply for an SSN in a state that is most convenient for them. This flexibility is particularly beneficial for those who arrive in the U.S. months in advance of their job start date, enabling them to save time and resources by choosing a SSA office closer to their current location.Despite the convenience offered, it's vital for applicants to be mindful of the address they provide for the mailing of their SSN card. The SSA will dispatch the SSN card to the given address, which should ideally be in the state where one's employment is based. For instance, if the employment is in Michigan, using a Michigan address ensures the SSN card reaches the correct destination. Typically, the delivery of the SSN card is expected within two weeks, although mailing times may vary.Yet, for L1 visa holders, the journey doesn't end with simply choosing a convenient SSA office location. The application process itself can be daunting, especially for those navigating it for the first time. Variations in processing times across different SSA offices necessitate advance planning. Some offices might have longer processing times, making it crucial for applicants to factor this into their preparations.The SSN acquisition process forms just one part of the bureaucratic challenges that L1 visa holders face even before commencing their employment in the U.S. Calls for clearer guidelines and expedited processing are growing louder, as these would significantly smooth the transition for work visa holders. As it stands, while the theory suggests a straightforward path to obtaining an SSN, the practical experience can vary greatly, often mired in delays and additional requirements.In conclusion, L1 visa holders must navigate the SSN application process with care, understanding that while they can apply at any SSA office in the U.S., challenges may still arise. Planning, patience, and persistence are key in overcoming bureaucratic hurdles and ensuring a smooth start to their employment journey in the United States.

# India's Opportunity Amid U.S. Tariff Shifts




The imposition of higher tariffs by the United States on goods from China, Mexico, and Canada has opened a window of opportunity for Indian exporters to increase their presence in the U.S. market. With these countries facing challenges due to the new tariffs, India has the chance to step in and fill the gap with its cost-effective production and diverse range of products. The president of the Federation of Indian Export Organisations (FIEO) has emphasized the urgency of seizing this moment, indicating that time is of the essence for India to act.However, this opportunity is fleeting, and India must move quickly to take advantage of it. Delays in developing and implementing effective trade strategies could allow other countries, such as Vietnam, Bangladesh, and Indonesia, to capture the market. These nations have been rapidly enhancing their export infrastructure and trade agreements, positioning themselves as formidable competitors. India can leapfrog the need for new manufacturing setups under the 'Make in India' initiative by utilizing its existing manufacturing capabilities to meet the increased demand from the U.S.To fully leverage this situation, India needs to focus on expanding production in key sectors like textiles, pharmaceuticals, auto components, and electronics. Swift action leveraging current infrastructure could provide India with a significant advantage. Moreover, the government must take decisive steps to reduce export bottlenecks, improve trade facilitation, and offer incentives to vital sectors. These measures will help accelerate India's export growth.Strengthening manufacturing capabilities and ensuring compliance with U.S. standards are also crucial for making Indian products more competitive in the U.S. market. The U.S. tariffs present a not-to-be-missed chance for India, but it requires prompt and proactive government policies and agile business strategies to make the most of it. India might even consider reducing tariffs on U.S. imports to foster better trade relations and secure reciprocal benefits, thus making its exports more appealing.By strategically targeting the U.S. market, India can not only occupy the space left by Canada, China, and Mexico but also potentially capture a significant market share. This strategy could help mitigate the impact of lowered tariffs on U.S. imports in the long run. "The word 'tariff' may be a favorite of Donald Trump, as he has claimed several times, but it is also creating tremors worldwide. Investors are closely monitoring how these new tariffs will affect various sectors. Many are worried, but in every turmoil, the one who searches for opportunity is the wise one," exemplifies the broader context in which India's strategic moves play out.

# ED Summons Lalu Prasad, Kin For Questioning In Land-For-Jobs Case



The Enforcement Directorate has summoned RJD president and former Bihar chief minister Lalu Prasad, his wife Rabri Devi and son Tej Pratap Yadav for questioning in the land-for-jobs money laundering case, official sources said on Tuesday.While Prasad, 76, has been asked to depose before the federal probe agency in Patna on Wednesday, his kin have been asked to appear on Tuesday. The statements of the three are to be recorded under the Prevention of Money Laundering Act (PMLA), the sources said.The sources, however, said that Prasad and his family members may not appear before the agency. Prasad and his younger son Tejashwi Yadav have been questioned by the ED in this case earlier. Last year, the ED filed a chargesheet in the case against Prasad's family members before a Delhi court, naming Rabri Devi and their daughters Misa Bharti and Hema Yadav as accused apart from some others.The probe pertains to the allegation that Prasad, during his tenure as the railway minister in the UPA-1 government at the Centre, indulged in corruption for the appointment of group D substitutes in Indian Railways during 2004-2009. According to a Central Bureau of Investigation (CBI) FIR, the candidates were told to "transfer land as a bribe" in return for jobs in the railways, the ED said in a statement earlier. The money laundering case is based on the CBI complaint."The family members of Lalu Prasad -- Rabri Devi, Misa Bharti and Hema Yadav -- who were made accused in the ED chargesheet, received land parcel(s) from the family of candidates (who were selected as group D substitutes in Indian Railways) for nominal amounts. "Hridyanand Chaudhary, another accused named in the chargesheet, is a former employee in the gaushala of Rabri Devi who had acquired property from one of the candidates and later transferred the same to Hema Yadav," the ED has said.Firms like A K Infosystems Private Limited and A B Exports Pvt. Ltd. were "shell" companies which received proceeds of crime for Prasad's family members, the agency said, adding that immovable properties were acquired in the name of the said companies by "front men". Later, the ED claimed, shares were transferred to Prasad's family members for nominal amounts.

# Bangladesh Slams US Spy Chief Gabbard's Remarks On Minority Persecution



The interim government of Professor Muhammad Yunus refuted US National Intellig ence Director Tulsi Gab bard's remarks on the alleged persecution of minority communities in Bangladesh saying her comments were "not based on any evidence or specific allegations"."They (Ga bbard's comments) paint an entire nation with a broad and unjustified brush," the chief adviser's office said on a verified Facebook post at around midnight Monday. It said Gabbard's statement in an Indian TV channel was "misleading and damaging to the image and reputation of Bangladesh, a nation whose traditional practice of Islam has been famously inclusive and peaceful and that has made remarkable strides in its fight against extremism and terrorism".The US spy chief, now in India, earlier on Monday said the "long-time unfortunate persecution, killing, and abuse of religious minorities like Hindus, Buddhists, Christians, and others has been a major area of concern for the US government and President Trump and his administration." In an interview with the TV channel, Gabbard alleged "persecution and killing" of religio us minorities in Bangladesh and that "the threat of Islamic terrorists" in the country was "rooted" in the "ideology and objective" to "rule and govern with an Islamist caliphate". She said, "The talks are just beginning between President Trump's new cabinet coming in and the Government of Bangla desh, but this continues to remain a central focus area of concern". But the chief adviser's office said groundlessly linking Bangl adesh to the idea of an "Islamist caliphate" undermined the hard work of countless Bangladeshis and their friends and partners around the world who were committed to peace, stability, and progress.It said Bangla desh "strongly condemns any efforts to link the country to any form of "Islamist calip hate"'. "Political leaders and public figures should base their statements, especially about the most sensitive issues, on actual knowledge and take care not to reinforce harmful stereotypes, to fan fears and potentially even stoke sectarian tensions," Yunus's office said.Gabbard, who arrived in New Delhi on Sunday on a three-day visit, spoke about the ideology of an "Islamic Caliphate" and how extremist elements and terror groups globally aim for such an outcome. The Chief Adviser's office, however, said Bangladesh, like many countries around the world, faced challenges of extremism, "but it has continuously worked in partnership with the international community, including the US, to address these issues through law enforcement, social reforms, and other counterterrorism efforts"."In support of our shared global efforts to combat extremism and terrorism, the Interim Government of Bangladesh remains committed to engaging in constructive dialogue based on facts and on respect for the sovereignty and security of all nations," the statement read.

# Western Railway Tightens Safety With New Crowd Control Measures: Check The New Guidelines



In a bid to prevent crowding and ensure safety, Western Railway (WR) has devised an extensive plan, summarised in over 10 pages, detailing measures for crowd control at railway stations, according to a report by Hindustan Times (HT). The guidelines, which aim to improve crowd management and prevent untoward incidents, were announced following the recent stampede in Delhi and heavy crowding during past festivals at stations like Bandra Terminus, Surat, and Udhna.On March 17, Union Railway Minister Ashwini Vaishnaw discussed these measures in the Rajya Sabha, outlining the steps Indian Railways is taking to ensure safety. The plan includes the creation of additional infrastructure, holding areas, and the suspension of platform ticket sales, alongside strict entry and exit control points.The guidelines identify nine crucial aspects that need to be addressed to handle emergency situations effectively. These include the deployment of railway staff and police forces, such as the Railway Protection Force (RPF) and Government Railway Police (GRP), to oversee ticket counters, platforms, waiting rooms, and foot-over bridges (FOBs). They will be stationed at strategic points to monitor crowds and manage movement.Another key aspect of the plan is the establishment of holding areas, which are designed to accommodate up to 3,000 passengers at a time. These areas will be equipped with seating, lighting, fans, drinking water, and public address systems to direct the crowd. Automatic ticket vending machines (ATVMs) and ticket counters may also be set up in these zones.According to a WR official, passengers will be directed to these holding areas based on train schedules and crowd estimates. Ticket sales will be monitored closely, with reports sent to senior officials if there is a sudden increase in demand for a particular destination. The idea is to adjust measures proactively to handle potential large crowds. The plan also includes avoiding changes to platforms for arriving trains to minimise confusion.To further manage crowding, more ticket windows will be kept open during peak times, and it will be ensured that all ATVMs are functioning properly. Additionally, the sale of platform tickets will be suspended during festivals and holidays, as was the case during Holi from March 12 to 16 at stations like Mumbai Central, Bandra Terminus, Vapi, Valsad, Udhna, and Surat.In response to incidents like the stampede at Bandra Terminus last October, WR authorities have proposed that passengers queue under the supervision of security personnel when trains reverse into stations. This measure aims to prevent accidents and ensure passengers can board safely.A WR official explained that these guidelines are essential for better planning and management during peak times, ensuring the safety and comfort of passengers at all times.

# Heartbreaking: Tragic Accident In US Kills 3 Telangana People




..The Indian community and particularly the Telugu population travel to the United States with great aspirations and hopes to go further ahead in their careers. However, there are vocational incidents that put these lives to a tragic and unforeseen end.The same has happened with a Telugu family that has been staying in the United States, which has now succumbed to a tragic accident.A devastating car accident in Florida, USA, resulted in the deaths of three Telugu individuals. The victims were identified as Praneetha Reddy, her son Harveen, and Sunitha, all of them being natives of Telangana. Reportedly, the crash occurred when their vehicle lost control and overturned, leading to their immediate demise.Praneetha's husband, Rohith Reddy, who was behind the wheel at the time of the accident, along with their younger son, survived with minor injuries, while Praneetha and Harveen passed awayPraneetha Reddy was originally from Tekulapalli village in Kondurg Mandal, Ranga Reddy district, Telangana. She was married to Rohith Reddy from Siddipet, and the family had been residing in the US. The incident has left their hometown in deep sorrow, as residents mourn the tragic loss of their community members.The villagers and family and friends of the affected family are inconsolable here in Telangana as they're unable to bear this tragic news.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# సంజూ శాంసన్, రాహుల్ ద్రవిడ్ మధ్య విభేదాలు!.. స్పందించిన హెడ్ కోచ్



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌తో విభేదాలంటూ వచ్చిన వార్తలపై ఆ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ స్పందించాడు. తనకు సంజూ శాంసన్ కు మధ్య ఎలాంటి వివాదం లేదని స్పష్టం చేశాడు. ఇలాంటి వదంతులు ఎక్కడి నుంచి పుట్టుకొస్తున్నాయో తనకు అర్థం కావడం లేదని.. సంజూ, తానూ జట్టు ప్రయోజనాల గురించే ఆలోచిస్తామని పేర్కొన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్‌లో సూపర్ ఓవర్ సమయంలో అందరు కలిసి నిర్ణయాలు తీసుకున్నారని చెప్పుకొచ్చాడు. మరోవైపు స్కాన్ ఫలితాలు వచ్చిన తర్వాతే సంజు శాంసన్ ఆడతాడో లేదో తెలుస్తుందని రాహుల్ ద్రవిడ్ వివరించాడు.రాజస్థాన్ రాయల్స్ జట్టులో కెప్టెన్ సంజు శాంసన్, కోచ్ రాహుల్ ద్రవిడ్ మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆర్చర్ బౌలింగ్ చేయాలని సంజు శాంసన్, రాహుల్ ద్రవిడ్ నిర్ణయించగా.. సందీప్ శర్మ కూడా అతనికి బౌలింగ్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. చివరికి సందీప్ శర్మ బౌలింగ్ వేశాడు. మరోవైపు కెప్టెన్ సంజు శాంసన్ బ్యాటింగ్ ఆర్డర్‌లో యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్‌లను రంగంలోకి దించాలనుకున్నాడు. కానీ రాహుల్ ద్రవిడ్ మరోసారి హెట్మెయర్‌ను ముందుంచాడు. సంజు నిర్ణయాన్ని రాజస్థాన్ జట్టు యాజమాన్యం దీనికి అంగీకరించకపోవడంతో.. రాహుల్ ద్రవిడ్ నిర్వహించిన సంప్రదింపులలో కూడా సంజు శాంసన్ పాల్గొనలేదు. దీనికి సంబంధించిన వీడియో విడుదలై అభిమానుల్లో వివాదానికి కారణమైంది. అంతే కాకుండా రాజస్థాన్ జట్టులో కెప్టెన్సీ విషయంలో యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్ మధ్య వివాదం చెలరేగిందని కూడా వార్తలు వచ్చాయి. ఈ స్థితిలో రాజస్థాన్ జట్టు నేడు లక్నో జట్టుతో ఆడనుంది.అంతకు ముందు రాజస్థాన్ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ మీడియాతో మాట్లాడుతూ.. "నాకు, సంజు శాంసన్ కు మధ్య విభేదాలు ఉన్నాయా? ఇలాంటి వదంతులు ఎలా పుడుతున్నాయో నాకు తెలియడం లేదు. సంజు శాంసన్, నేను ఒకే మనస్తత్వంతో పనిచేస్తున్నాం. సూపర్ ఓవర్ సమయంలో తీసుకున్న నిర్ణయాల సమయంలో సంజు శాంసన్ కూడా ఉన్నాడు. మేమే కాదు, కోచింగ్ సిబ్బంది, విశ్లేషకులు సహా అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నాం. ఆ ఫలితాలు మాకు ఎదురుదెబ్బ తగిలింది. కానీ మా జట్టుపై, మా ఆటగాళ్లపై మాకు నమ్మకం ఉంది. అదేవిధంగా, సంజు శాంసన్ నిర్ణయాలకు నా పూర్తి మద్దతు ఉంది." అని రాహుల్ ద్రవిడ్ పేర్కొన్నారు.సంజు శాంసన్ ప్రస్తుతం వెన్ను నొప్పితో బాధ పడుతున్నాడని.. స్కాన్ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నామని.. ఆ రిజల్ట్ వచ్చిన తర్వాతే సంజు శాంసన్ ఈ మ్యాచ్ లో ఆడతాడా లేదా అనేది స్పష్టంగా తెలుస్తుందని రాహుల్ ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.

## విరాట్ కోహ్లీ 6 ఓవర్ల మ్యాచ్ అనుకున్నాడు.. అందుకే..: మహ్మద్ కైఫ్

పంజాబ్ కింగ్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌ను విరాట్ కోహ్లీ 6 ఓవర్ల మ్యాచ్‌గా భావించి మొదటి బంతి నుంచే దూకుడుగా బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నించాడని.. ఫలితంగా అతను వికెట్ కోల్పోయాడని భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ విమర్శించాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. వర్షం కారణంగా మ్యాచ్?ను 14 ఓవర్లకు కుదించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదట బ్యాటింగ్ చేసింది. ఆ జట్టు ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ కొన్ని పరుగులకే ఔటయ్యారు.ఈ ఏడాది ఐపీఎల్ లో ఆర్సీబీ తరపున విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లుగా నిలిచారు. విరాట్ కోహ్లీ 7 మ్యాచ్‌ల్లో 249 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ 49.8 సగటు, 141.47 స్ట్రైక్ రేట్‌తో రాణించాడు. కోహ్లీ మూడు హాఫ్ సెంచరీలు కూడా సాధించాడు. కొన్ని మ్యాచ్‌ల్లో ఫిల్ సాల్ట్ విరాట్ కోహ్లీ కంటే మెరుగ్గా బ్యాటింగ్ చేశాడు.ఈ పరిస్థితిలో 14 ఓవర్ల మ్యాచ్‌లో వారిద్దరూ దూకుడుగా ఆడతారని భావించినప్పటికీ.. ఇద్దరూ వరుసగా ఔటవ్వడం తీవ్ర నిరాశ కలిగించింది. ముఖ్యంగా విరాట్ కోహ్లీ కేవలం 3 బంతులు ఎదుర్కొని ఒక పరుగు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. దీని కారణంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పరుగులు సాధించడంలో ఇబ్బంది పడింది. 14 ఓవర్లు ముగిసేసరికి ఆ జట్టు 9 వికెట్ల నష్టానికి 95 పరుగులు మాత్రమే చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ కేవలం 12.1 ఓవర్లలోనే సాధించింది.

# ఎర్ర చీర కట్టులో సంయుక్త

మలయాళ సినిమా పాప్‌కార్న్‌తో దాదాపు దశాబ్ద కాలం క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. వరుసగా మలయాళ సినిమాలు చేస్తూ వచ్చిన ఈమెకు 2018లో కలరి అనే తమిళ సినిమాలో నటించే అవకాశం దక్కింది. అత్యధిక మలయాళ సినిమాల్లో నటించిన సంయుక్త మీనన్ ఆ తర్వాత తమిళ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించింది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు కూడా పలు సినిమాలతో సుపరిచితురాలు అయింది. తెలుగులో ఈమె భీమ్లా నాయక్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి విరూపాక్ష సినిమాతో భారీ విజయం దక్కింది.తెలుగులో వరుసగా సార్, విరూపాక్ష, బింబిసార సినిమాలతో సక్సెస్‌లు దక్కాయి. దాంతో ఈ అమ్మడు ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈమె మూడు సినిమాల్లో నటిస్తోంది. మూడు సినిమాలు సైతం ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న అఖండ 2 సినిమాలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు. నారి నారి నడుమ మురారి సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే. గతంతో పోల్చితే తెలుగులో ఈ సారి మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్‌లు చేస్తున్న సంయుక్త మీనన్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంయుక్త మీనన్ తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 3.3 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఈమె మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి చీర కట్టు ఫోటోలతో సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందమైన ఎర్ర చీర కట్టు ఫోటోలతో సంయుక్త మీనన్ వైరల్ అవుతోంది. స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి, రెడ్ చీర కట్టులో అందంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన సంయుక్త మీనన్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.2016లో షైన్ టామ్ చాకో కు జోడీగా పాప్‌కార్న్ సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. తక్కువ సమయంలోనే సంయుక్తకి మలయాళ సినిమా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కింది. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వచ్చింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఉన్న సంయుక్త మీనన్ కాస్త ఆలస్యంగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకు పోతుంది. అందమైన ఈ మలయాళి ముద్దుగుమ్మ టాలీవుడ్‌లో రాబోయే రెండు మూడు ఏళ్లలో వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేస్తే మరిన్ని సినిమా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# సూర్య రెట్రో ట్రైలర్ టాక్.. అందరి పల్స్ పట్టేశాడు..!




కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్ లో స్టార్ హీరో సూర్య లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా రెట్రో. 2%ಣ% ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో జ్యోతిక, సూర్య నిర్మిస్తున్న ఈ సినిమాలో పూజా హెగ్దే హీరోయిన్ గా నటిస్తుంది. టీజర్ తో సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసిన రెట్రో యూనిట్ లేటెస్ట్ గా ట్రైలర్ ని రిలీజ్ చేసింది. ఈ సినిమాకు సంతోష్ నారాయణ మ్యూజిక్ అందిస్తున్నారు.సూర్య రెట్రో ట్రైలర్ విషయానికి వస్తే.. ఇది పక్కా కార్తీక్ సుబ్బరాజ్ మార్క్ సినిమాగా వస్తుంది. సినిమాలో సూర్య వింటేజ్ లుక్, మాస్ యాక్షన్ అంతా కూడా ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. ఐతే ట్రైలర్ లో కథ అంత క్లారిటీగా చెప్పలేకపోయినా ఒక హీరో ఒక విలన్ మధ్యలో సూర్య మాస్ యాక్షన్ హంగామా పక్కా పైసా వసూల్ సినిమాగా అనిపిస్తుంది.సూర్య నుంచి ఈమధ్య కొంతకాలంగా డిఫరెంట్ సినిమాలు వచ్చాయి. కంప్లీట్ మాస్ సినిమా వచ్చి చాలా రోజులు అవుతుంది. అందుకే ఫ్యాన్స్ కి కమర్షియల్ సినిమాతో సూపర్ మాస్ ట్రీట్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యాడు సూర్య. రెట్రో ట్రైలర్ చూస్తే అది పక్కా ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ పెట్టేలా ఉందనిపిస్తుంది. ఈ సినిమాను మే 1న రిలీజ్ లాక్ చేశారు. సినిమాలో పూజా హెగ్దే డీ గ్లామర్ లుక్ ట్రైలర్ వరకు జస్ట్ ఓకే అనేలా ఉన్నా సినిమాలో ఎలా ఉంటుందో చూడాలి.సూర్య రెట్రో సినిమాకు శ్రేయాస్ కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సూర్య వింటేజ్ లుక్స్ ఆడియన్స్ కి మజా అందిచేలా ఉన్నాయి. ట్రైలర్ ఇంప్రెస్ చేయగా మే 1న సూర్య రెట్రో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. సూర్య రెట్రో సినిమా తెలుగులో కూడా భారీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. సూర్యకు తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది కాబట్టి రెట్రో మ్యాజిక్ చేస్తుందేమో చూడాలి. కార్తీక్ సుబ్బరాజు, సూర్య కాంబోలో క్రేజీ మాస్ అటెంప్ట్ గా రెట్రో మూవీ వస్తుంది. ఈ మూవీపై ఉన్న అంచనాలు ట్రైలర్ తో రెట్టింపు అయ్యాయి. మరి సినిమా ఏ రేంజ్ లో ఉంటుంది అన్నది రిలీజ్ అయ్యాక తెలుస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM